ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 04, మే 2026 16 పేజీలు




16వ పేజీలో...

## గాలి, వాన బీభత్సం

తడిసి ముద్దయిన మొక్కజొన్నలు

# రైతన్న.. గుండె పగిలింది

## అగ్నికి ఆహుతైన 200 కింటాళ్ల మొక్కజొన్న బస్తాలు

- 30 గొర్రెల సైతం మృత్యువాత
- 40 మంది రైతుల కళ్ళల్లో కన్నీరు
- రెండు ఫైర్ ఇంజన్లు అయినా అదుపులోకి రాని మంటలు
- లబోదిబో అంటున్న రైతన్నలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం







చింతకాని

ప్రభాతవార్త మే 3 : ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే దశలో అగ్నికి ఆహుతై మంటల్లో కళ్ళముందే కొన్ని వందల క్వింటాల బస్తాలు కాలిపోతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతన్న గుండె పగిలిపోయిన ఘటన మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు పాతర్లపాడు గ్రామంలో ఊరు శివారులో అనేకమంది రైతులు మొక్కజొన్న పంటను కల్లాలలో పోసుకున్నారు. దీనిలో కొందరు కాటాలు వేశారు. మరికొందరు బస్తాలు లాట్ వేసి ఉంచారు. గత నెల రోజుల క్రితమే గ్రామంలో ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కాటాలు వేసింది. కానీ ఇంతవరకు ఎగుమతి గోడన్‌లకు ఎత్తకపోయేసరికల్లా ఆ బస్తాలు ఆ కల్లాల్లోనే ఉండిపోయాయి. ఇది ఇలా ఉండగా ఆదివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి తన పంట పొలానికి నిప్పంటించుకుని వస్తే ఆ నిప్పు కాస్త ఆ పరిసర ప్రాంత మొక్కజొన్న దంటుకు అంటుకొని చివరికి కల్లాల్లో ఉన్న సుమారు 40 మంది రైతుల 200 క్వింటాళ్ల బస్తాలు ఆ మంటలో ధ్వంసం అయిపోయాయని రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

2వ పేజీలో...

# కాయ్ రాజా కాయ్

## జిల్లాలో జోరుగా ఐపీల్ పందేలు

### ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ దందా

### చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : ఐపీఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం కావడంతో బెట్టింగ్ దందా కూడా ప్రారంభమైంది. గతంలో కొన్ని అడ్డాలను ఏర్పాటుచేసుకొని పందేలు నిర్వహించగా పోలీసుల నిఘా దాడులతో బెట్టింగ్ రాయుళ్లు రూట్ మార్చారు. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అంతా ఆన్లైన్లోనే నడిపిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ కేంద్రంగా ఎక్కడివారు అక్కడే ఉంటూ బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. మ్యాచ్ టూ మ్యాచ్, బాల్ టూ బాల్ బెట్టింగ్లు జిల్లాలో భారీగా జరుగుతున్నాయి. గతంలో జిల్లాకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ బెట్టింగ్ వ్యవహారాల్లో కీలక సూత్రధారులుగా వ్యవహరించారు. ప్రస్తుతం కొత్తవారు, యువత ఈ బెట్టింగ్ వ్యవహారాల్లో కీలకంగా మారినట్లు సమాచారం.

16 లో..



16వ పేజీలో...

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 3 ప్రభాతవార్త




# ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా









ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న ఏబీవీ డిగ్రీ కాలేజ్, అలాగే పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలకేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షకేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని పరిశీలించి అలాగే పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, గైర్హాజరుశాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షాకేంద్రాలలోకి అనుమతించకూడదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, పోలీసు అధికారులు, నీట్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లాలు ఉన్నాయ్.. రికార్డుల్లో మాత్రం గల్లంతు..!

**- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి**

**- పైరవీలతో కనెక్షన్ల మాయం..?**

**జనగామ, మే 3 ప్రభాతవార్త :**

జనగామ మున్సిపల్ పరిధిలో నల్లా (వాటర్) కనెక్షన్ల నమోదులో భారీలోపాలు వెలుగుచూస్తున్నాయి... ఒకవైపు ఉన్న నల్లా కనెక్షన్లకు బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడం, మరోవైపు కొన్ని కనెక్షన్లే పూర్తిగా ఆన్‌లైన్‌లో లేకపోవడం మున్సిపల్ వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెడుతోంది. ఇటీవల బిల్ కలెక్టర్లు, వాటర్‌మెన్‌లు వారి పరిధిలో ఇంటి పన్నులకోసం వెళ్ళినప్పుడు అనేక నల్లా కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల







దృష్టికి తీసుకెళ్లగా, కొన్ని కనెక్షన్లను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా 2019లో మిషన్ భగీరథ" కింద అమలు చేసిన ఒక రూపాయి నల్లా కనెక్షన్ పథకం ద్వారా ఇచ్చిన కనెక్షన్లలోనే అధికభాగం ఆన్‌లైన్‌లో నమోదు కాకపోయినట్లు సమాచారం. ఆసమయంలో డిజిటల్ నమోదు వ్యవస్థ సమగ్రంగా అమలులో ఉన్న కూడా ఈపరిస్థితికి కారణమని ఎలా ఉన్నది అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. అయితే మిగిలిన కనెక్షన్ల సంఖ్య ఎంత? వాటి స్థితిగతులపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా, కొంతమంది ప్రజాప్రతినిధుల పైరవీలతో కొన్ని నల్లా కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకుండా ఉంచడమే కాకుండా, కొన్నిసార్లు మున్సిపల్ రికార్డులనుంచే తొలగించబడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో నమోదు కాని కనెక్షన్ల కారణంగా గత కొన్నేళ్లుగా మున్సిపల్ ఆదాయానికి గండిపడినట్లు తెలుస్తోంది. బిల్లులు చెల్లించినప్పటికీ సిస్టంలో నమోదు కాకపోవడం, ఇంట్లో నల్లా కనెక్షన్ ఉన్నాకూడా అధికారిక రికార్డుల్లో కనిపించకపోవడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్ని నల్లా కనెక్షన్లను తక్షణం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు, గత రికార్డులపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన సుదీక్షకు సత్కారం

**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**

జిల్లెల సిద్ధారెడ్డి మనుమరాలు సుదీక్షకు పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో పదిలోపు ర్యాంకు సాధించి 591మార్కులతో ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, వేముల బాలరాజు, నర్ర కరుణాకర్‌రెడ్డి ఆ అమ్మాయిని ఆశీర్వదించి శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి తాతకు తగ్గ మనవరాలుగా పేరు తెచ్చినందుకు అభినందించారు. పై చదువులలో రాణించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఎక్కడ చదివిన ఎంతఎత్తు ఎదిగిన కన్న ఊరును మరవద్దని



గుర్తు చేశారు. ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడు గ్రామాభివృద్ధికి, ప్రజలకు తోచిన సహాయం చేయడానికి ఎప్పుడూ ముందు ఉండాలని కోరారు.

## రైతన్న గుండె పగిలింది

**మొదటి పేజీ తరువాయి..**

అంతేకాకుండా మేతకు వెళ్లినటువంటి గొర్రెలు కూడా ఆ మంటల్లో చిక్కుకొని ఊపిరాడక 30 గొర్రెలు మృత్యువాత పడిన పరిస్థితి నెలకొంది సాయంత్రం సమయంలో గాలి దుమారం ఒక్కసారిగా ఎగిసిపడడంతో మంటలు కూడా అట్టి గాలికి ఎగిసి పడటంతో ఉధృతంగా మంటలు వ్యాపించడంతో రెండు ఫైరింజన్లు వచ్చినా గాని అదుపులోకి రాని పరిస్థితి నెలకొంది వాస్తవానికి నెల రోజులు కాటా లేసినా గాని ఇంతవరకు బస్తాలను ఎగుమతి చేసుకో పోవడంతో ఈ తీవ్రమైన నష్టం రైతన్నలకు వాటిల్లిందని లబోదిబో గుండెల పగిలిన రోదిస్తున్నారు మంటలు ఎగిసిపడి కళ్ళ ముందే కాటా వేసిన బస్తాలు కాలిపోతుంటే రైతన్న కళ్ళల్లో కన్నీళ్ల పలువురిని కంటతడి పెట్టిస్తున్న ఐ దీని ద్వారా కొన్ని లక్షలు రూపాలు రైతన్నలు నష్టపోవడం జరిగిందని వారు తెలిపారు ఇంత జరిగినా గాని సంఘటన స్థలానికి అధికారులు కన్నెత్తి కూడా చూడలేదని స్థానికులు వాపోతున్నారు

## రైతులు అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**ఇబ్బందులు ఎదురైతే నా దృష్టికి తీసుకురండి**

**మల్లంపల్లి లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి**

**మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

మక్కజొన్న రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వారికి అండగా ఉంటామని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలో మార్క్ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు . రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి హయాం వరకు ఎప్పుడూ కూడా రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రూ. 21 వేల కోట్లతో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కరెంటు లేని టైంలో ఉచిత కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నామని,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగితే బీఆర్ఎస్ నాయకులు వాటిని పెద్దగా భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని,మరి వరి వేస్తే ఉరే అని చెప్పినటువంటి విషయాన్ని మర్చిపోయినరా అని ప్రశ్నించారు. రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎక్కడ కూడా దళారీల ప్రమేయం లేకుండా,తరుగు తీయకుండా చూడాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండెం రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఉప సర్పంచ్ అంకం సురేష్, మాజీ ఉప సర్పంచ్ చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, వనమా శ్రీను,వేణు, కొంగరి నరేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉరుములకు ఉలిక్కిపడుతున్న అన్నదాత

**ఆదివారం ఈదురు గాలులతో బెంబేలు**

**పరదాల కోసం పరుగులు**

**వాన పడితే అప్పులపాలే**

**గోవిందరావుపేట మండల రైతుల ఆవేదన**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

మండలంలో వరుణుడి భయంతో, రైతన్నలకు కంటిమీద కునుకు కరువైంది. ఉదయం ధాన్యం ఆరబోస్తే, సాయంత్రం ఉరుములు, మెరుపులతో పరుగులు తీసి పరదాలు కప్పాల్సి వస్తోంది. లక్నవరం చెరువు కింద 6000, చెరువు నీళ్లతో, బోర్ల కింద 2000 ఎకరాల్లో రబీ సాగు చేశారు. ఇప్పటికీ సగం ధాన్యం కూడా కేంద్రాలకు చేరలేదు. మండలంలో ఐకెపి11, పిఏసిఎస్10 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి.మరో 20 రోజులు వాన పడకుంటే బతికిపోతాం" అని రైతులు వాపోతున్నారు. వర్షం వస్తే పంటంతా బూడిదేనని ఆందోళన చెందుతున్నారు.

# ప్రకృతి ప్రసాదం..ఆరోగ్యానికి వరం:

**నోరూరించే తాటి ముంజలు.**

**వేసవిలో తాటి ముంజలతో ఉపశమనం.**

**తాటి ముంజలు జోరు..తాటి ముంజలలో పోషకాలు పుష్కలం.**

**తాటి ముంజలలో ఎన్నో లాభాలు:**

**వైద్య నిపుణులు. తాటి ముంజలు స్వచ్ఛతే సొంతం చేసుకుంటుంది.**

**తాటి ముంజలు స్వచ్ఛంగానే లభిస్తున్నాయి.**

**దీంతో ఆరోగ్య ప్ర దాతగా విరిజిల్లుతున్నాయి.**

**వేసవిలో తాటి ముంజల డిమాండ్ అంతా ఇంతా కాదు..ఇవి శరీరానికి చలువ నంది స్తాయని తెలిసిందే..**

**వేసవిలో ఇవి విరివిరిగా ఎలాంటి పెట్టుబడి కల్తీ లేకుండా తాటి చెట్టు నుంచి లభిస్తాయి.ప్రకృ తిలో లభించే వీటితో గ్రామీణులకు ఉపాధి పొందుతున్నారు.బయట ప్రాంతాల నుంచి గంపల్లో..ఆటోలలో..తాటి కాయలు..ముంజలు..మండల కేంద్రానికి తరలించి విక్రయిస్తున్నారు.**

*ఏన్కూరు,మే 03, ప్రభాతవార్త :*

వేసవి వచ్చిందంటే చాలు తాటి చెట్టుకు కాయలు విరివిరిగా కనిపిస్తాయి.ప్రతి ఒక్కరు తినాలనే తాపత్రయం పడు తుంటారు.పట్టుకుంటే జారిపోయేలా..నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండేవే తాటిముంజలు..శరీరానికి చలవ క లిగించే వీటిని ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.వేసవి ఎండల తాపం తీర్చే ముఖ్యమైన వాటిలో ముంజలు ఒ కటి.తాటిచెట్ల కాయల నుంచి లభించే ఈముంజలకు వేసవి కాలంలో ఎంతో డిమాండ్ ఉంటుంది.పట్టణ..గ్రామీణ ప్రాంతాలలో వీటిని ఎగబడి మరీ కొం టుంటారు.మండల కేంద్రంలో తాటికాయల నుంచి ముంజలను తీసి అమ్ము తున్నారు.దీంతో అమ్మకాలు జోరందుకున్నాయి.ఇతర తిను బండారాలతో పోల్చుకుంటే వీటి ధరతక్కువే.మండల కేంద్రంలో డజన్ ముంజల ధర 50 రూపాయలకు అమ్ము తున్నారు.దీంతో పలువురు ముంజల వ్యాపారముతో జీ నోపాధిని సాగిస్తున్నారు.బ యట నుండి కొబ్బరిలా ఉంటాయి.జెల్లీలా పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉం టాయి.తాటి ముంజలు పూర్తిగా ఆర్గానిక్ ఫుడ్..శరీరానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటున్నాయి అంటు న్నారు వైద్య నిపుణులు..ఓవైపు భగభగ మంటున్న ఎండలు..మరోవైపు రోడ్లన్నీ నిప్పుల కుంపటిని తలపించేలా సుర్రు మంటాయి.ఇళ్లల్లో నీడ పట్టున కూర్చున్న..ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిపోతాం..కాలానికి తగ్గట్లు కమ్మ ని రుచులను వెంటబెట్టుకు వచ్చే తాటి ముంజలు తినేందుకు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ఉప యోగ పడతాయి.పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి చాలా మంచిది.శిశువుకు మంచి పోషకాలు కూడా లభిస్తాయి.ముం జలలో శరీరాన్ని కావలసిన ఏ.బి.సి విటమిన్లు..ఐరన్..జింకు..ఫాస్పరస్..పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటా యి.వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల..శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి..అలాగే చికెన్ పాక్స్ తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి..శరీరాన్నిచల్లగా ఉంచుతాయి.తియ్య గా..నోట్లో వేసుకుంటే..కరిగిపోయేలా ఉండేవి..వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది.ఈ తాటి ముంజలు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ యాపిల్ అని కూడా అంటారు.ఎండా కాలం ప్రారంభం కాగానే తాటి ముంజలు మా ర్కెట్లో మనకు దర్శనమిస్తాయి.వీటిని కన్నడలో..తాటి నుంగు అని..తమిళంలో..నుంగు అని అంటారు.శరీరాన్నిచ ల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి.

**వేసవిలో చలవ కోసం తాటి ముంజలు తినడం చాలా అవసరం :**

తాటి ముంజల్లో తక్కువ మొత్తములో క్యాలరీలు..ఎక్కువ మొత్తంలో శరీరానికి కా వలసిన శక్తి ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజలను తినడం చాలా అవసరం.కొంత మందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తుంటాయి.వీటినుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే !

**నిర్జలీకరణం నుంచి ఉపశమనం :**

ఎండాకాలంలో ఎన్ని నీళ్లు తాగినా నిర్జలీకరణ అయిపోవడం సర్వ సాధారణం..కా బట్టి ముంజలలో నీటి శాతం అ ధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు.వేసవిలో శరీరానికి కావలసిన మి నరల్స్..చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి.వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి..ఐరన్..కాల్షియం..శరీ రానికి చాలా అవసరం.ఈ పండు ఆకారంలో లీఛీ పండును పోలి ఉంటాయి.రుచి లేత కొబ్బరిలా..

**ఉంటుంది.గర్భిణీ మహిళలకు మంచిదే :**

గర్భాధారణ సమయంలో మహిళలకు కొంత మందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుం ది.అలాంటివారు ముంజల్ని తినాలి..ఫలితంగా జీర్ణ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది.అంతేకాకుండా..ఈ సమయ ములో ఎదురయ్యే మలబద్ధకం..ఎ.సీ.డీ.టీ..లాంటి ఆరోగ్య సమస్యలన్ని కూడా దూరం చేస్తాయి.

**శరీర బరువును తగ్గిస్తాయి :**



తాటి ముంజల్లో శరీరాన్ని కావలసిన ఏ.బీ.సీ.విటమిన్లు..ఐరన్..జింకు..ఫాస్పరస్..పొటాషియం..వంటివి పుష్కలంగా ఉంటాయి.వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండ టం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి.అలాగే చికెన్ పాక్స్ తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి..శరీరాన్నిచల్లగా ఉంచు తాయి.

**మన శరీరంలో ఉండే విష పదార్థాలు మాయం :**

తాటి ముంజులు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. తాటి ముంజల లో అధిక మొత్తంలో ఉండే పొ టాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది.

**కొంత మందికి వాంతులయ్యేలా ఉంటే :**

అధిక ఎండ వేడిమికి కొంత మందికి ఒక్కొక్కసారి వాంతులయ్యేట్లు అనిపిస్తుంది. ఇలాంటి అప్పుడు నిమ్మరసం తాగుతారు.ఒకవేళ నిమ్మరసంతో ఎలాంటి ఫలితం లేకపోతే తాటి ముంజలు తినడం మంచిది.వెంటనే సెన్సేషన్ నుంచి ఉపశమనం పొందవచ్చు.

**వివిధ రకాల క్యాన్సర్ల నుంచి :**

తాటి ముంజలు..వివిధ రకాల ట్యూమర్స్..బ్రెస్ట్ క్యాన్సర్..కణాలను అభివృద్ధి చేసే ఫైటో కెమికల్స్..ఆంథోసయని న్..లాంటి వాటిని నిర్మూలిస్తాయి.కాబట్టి తాటి ముంజలని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి దూరంగా ఉం డొచ్చు.శరీరంలో గ్లూకో జ్ స్థాయిని పెంచి..శరీరానికి కావలసిన మినరల్స్..న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలెన్స్ చేయ డంలో కూడా తాటి ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి.

**వేసవి కాలంలో అలసట దూరం :**

వేసవిలో అలా కాసేపు బయటికి..వెళ్లొస్తేనే అలసిపోతాము కదా..! అంతే కాదు..వి పరీతమైన చెమట పోస్తుంది.. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది.ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని అందించి..అలసట నుంచి..ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం తాటి ముంజలన్ని తినడం..తాటి ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు.. డాక్టర్ నంద్యాల బాలకృష్ణ.. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఏన్కూరు. ఈ తాటి ముంజలలో తక్కువ మొత్తంలో క్యాలరీలు.. ఎక్కువ మొత్తంలో శరీరాన్నికి కావలసిన శక్తి పదార్థం ఉం టుంది.వేసవిలో శరీరానికి కావలసిన మినరల్స్..చక్కెరల ను సమతుల్యం చేస్తాయి.జీర్ణశక్తిని పెంచుతుంది.ముం జలలో అధికమొత్తంలో నీరు ఉండడం వల్ల శరీర బరువును కూడా తగ్గిస్తాయి.కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. వేసవిలో అలసట తగ్గుతుంది.బహుళ ప్రయోజనకారిగా ఉన్నతాటి ముంజలను వేసవిలో నిత్యం తిన డం ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ నంద్యాల బాలకృష్ణ చెబుతున్నారు






## అక్రమ ఇసుక లారీ పట్టివేత

*దమ్మపేట రూరల్ మే 3 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించిన ఇసుక లారీని ఆదివారం పోలీసులు పట్టుకున్నామని ఎస్సై తెలిపారు. పట్టుకున్న లారీపై కేసు నమోదు చేశారు. ఇసుకను ఎవరైతే దమ్మపేట మండలంలోకి తీసుకొని వస్తున్నారో వారిని ముద్దాయిలుగా చేర్చి కేసును నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా లో ఉన్న ముద్దాయిలను బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.




## ఐదు లారీలు, ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు

*కొత్తగూడెం క్రైమ్, మే 3 ప్రభాతవార్త:*

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు, ఒక జేసీబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు, ఒక జెసీబీను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## మండలంలో దొంగల బీవత్సం......

**బంగారం నగదు అపహరణ...**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పోలీసులు**

*చంద్రుగొం ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలంలోని గత కొన్ని నెలల నుండి దొంగలు భీమత్యం సృష్టిస్తున్నారు .... వివరాల్లోకి వెళ్తే చంద్రుగొంమండలం చంద్రుగొండ గ్రామ పంచాయతీ అంబేద్కర్ నగర్ కుచెందిన వాడపల్లి వెంకటి తెలిపిన వివరాల ప్రకారం కుటుంబం తో. గత నెల 29 4 2026న రాత్రి ఎనిమిది గంటల సమయంలో. భార్య వెంకటమ్మతో కలిసి ఇంటికి తాళం వేసి ఏన్కూర్ మండలం లింగన్నపేట గ్రామం లో బంధువుల వివాహానికి వెళ్ళినారు తిరిగి శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయం కి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తాళం పగలగొట్టి ఉండగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి బీరువా లాకర్లో దాచిన ఆరు గ్రాముల బంగారం మరియు నగదు 40000 కనిపించలేదు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం కలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పై న తెలపబడిన సొత్తును తొలగించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి సీఐ శ్రీలక్ష్మి మ్ర తన సిబ్బందితో ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు చేసినారు. దొంగల ఆచూపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేమని వారు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతా ప్రజలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే ముందు తమ విలువైన బంగారం నగదు వంటి వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అలానే అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు



# టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రధానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న నల్లబెల్లి సిసిఏ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో విజేతలకు భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ చిన్ననల్లబల్లి సర్పంచ్ తునికి జయరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు ఆదివారం జరిగిన ఫైనల్ క్రికెట్ పోటీల్లో సీతానగరం టీం కొత్తపల్లి టీం తలపడగా కొత్తపల్లి టీం విజేతగా నిలిచింది విజేతలకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం అతిధులు మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించుతాయని క్రీడలతో పాటు యువకులు విద్యలో కూడా రాణించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తునికి కామేష్ తెల్లం హరికృష్ణ మట్ట వెంకటేశ్వరరావు పూసం సావిత్రి కాక తిరుపతిరావు నాగార్జున చంటి రాధాకృష్ణ పలువురు గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





మండల పరిధిలోని ముసలమడుగు గ్రామానికి చెందిన పూజారి రమేష్ అనే వ్యక్తికి చెందిన పూరిల్లు శనివారం పిడుగుపాటుకు దగ్ధమైంది సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం పరామర్శించారు ఈ సందర్భంగా నిత్యవసర సరుకులు కొంత ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించి ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఆ కుటుంబానికి అండదండలుగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచలక్షేత్రం ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి చేయూతనందించారు నిత్యవసర సరుకులు దుస్తులు కూరగాయలను ఆ కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లల చదువులకు చిన్న అరుణాచల క్షేత్రం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామ పంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అరుణసేవా కార్యదర్శి దామెర్ల మాధవి అరుణ సేవాగణాలు బాలకృష్ణ మహేష్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం డీఎస్పీగా అరుణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

భద్రాచలం, ప్రభాతావార్త:



భద్రాచలం సబ్ డివిజన్ పోలీస్ అధికారి (డీఎస్పీ)గా అరుణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ అదనపు ఎస్పీ గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో అరుణ్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం ఉదయం స్థానిక డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా సంప్రదించవచ్చని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భద్రాచలం వంటి కీలకమైన ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం బాధ్యతతో కూడుకున్నదని, అందరి సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడే సందర్భంగా కార్మిక నాయకులకు ఘన సన్మానం

## రివర్ సైడ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

సారపాక, ప్రభాతవార్త:

"మేడే" ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం రివర్ సైడ్ రోటరీ క్లబ్ నాయకులు ఐటిసి పిఎస్పీడీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నాయకులను ఘనంగా సన్మానించారు. సమాజంలో వ్యక్తిగత ప్రయోజనాలు పెరుగుతున్న ఈ కాలంలో, తోటి కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాటీ సోమిరెడ్డి, జేఏసీ జాయింట్ కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, సర్వేశ్వరరావు, బల్లెం నాగయ్య, ఎస్కే పాషా తదితరులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్, ప్రస్తుత రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ అధ్యక్షులు డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ నాయకత్వం అనేది కత్తి మీద సామువంటిదని పేర్కొన్నారు. పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కార్మికుల




సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సామరస్యపూర్వక ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా నాయకులు డా. మడిపెద్ద రమేష్, రోటరీ క్లబ్ కాబోయే అధ్యక్షులు రొటేరియన్ ధనకొండ రాఘవయ్య, భవిష్యత్తు అధ్యక్షులు బాచినేని రామకృష్ణ, సభ్యులు రవికుమార్ పాల్గొన్నారు. అలాగే మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మరియు అనేక మంది కాంట్రాక్టు కార్మికులు హాజరయ్యారు.

# ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు అద్భుతం

## - కేయూ ప్రొఫెసర్స్ బృందం

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు చాలా అద్భుత ఉన్నాయని, గిరిజన అభివృద్ధి కొరకు పాటుపడడమే కాక వారి సంస్కృతిని ప్రతిబింబించేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మదర్ తెరిస్సా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్రం విభాగం ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ వెంకయ్య, బోటనీ విభాగము డాక్టర్ కరుణాకర్ రావు మరియు డాక్టర్ ఆశీర్వాదం మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను మరియు కళాకృతులను పరిశీలించినారు. మారుమూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు మరియు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను నిరోధించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

## భారీగా తరలివచ్చిన భక్తులు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద లక్ష్మీ ౹నరసింహస్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి అత్యంత వేడుకగా ఖిరథసేవఖి (రథోత్సవం) నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

## నయనానందకరంగా రథయాత్ర:

మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య రథయాత్ర ప్రారంభమైంది. "నమో నారసింహా.. గోవిందా.. గోవిందా.." అంటూ భక్తులు రథాన్ని భక్తిశ్రద్ధలతో లాగారు. భక్తులు రథంపైకి ఉలవలు, పెసలు, మిరియాలు విసురుతూ తమ మొక్కులను తీర్చుకున్నారు. మహిళలు హారతులు సమర్పించగా, కోలాట బృందాల ప్రదర్శనలు, భజన మండళ్ల కీర్తనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.







# తిరుమలగిరిలో రోడ్ల అక్రమాలు

## పట్టించుకోని అధికారులు

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

## మున్సిపాలిటీలో రోడ్లు అమ్మబడును

**తిరుమలగిరి మే 3 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఏర్పడితే విశాలమైన రోడ్లు మెరుగైన సౌకర్యాలు ఇతర అవసరాలు వస్తాయి అనుకుంటే ఉన్న అవసరాలనే కొంతమంది తీర్చలేక పోతున్నారు తిరుమలగిరి మున్సిపాలిటీ 2018లో నూతనంగా ఏర్పడింది నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ ప్రస్తుతము ఊరు గొప్ప పేరు దిబ్బగా మారింది మున్సిపాలిటీలో ఇల్లు నిర్మించుకోవాలంటే లక్షల రూపాయలు పర్మిషన్లకు కట్టవలసి వస్తుంది దీనికి తోడు ఇంటి పనులు అధికమయ్యాయి ఇతర బిల్లులు కూడా పెరిగాయి కానీ సౌకర్యాలు లేక డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మున్సిపాలిటీ కంపు కొడుతుంది. తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా ఏ వార్డుకి వెళ్ళిన పురుగు నీరు వీధిలో చెత్తాచెదారాలతో పారిశుద్ధ కార్మికులు మెయిన్ రోడ్ల పైన మాత్రమే శుభ్రం చేస్తారు కానీ వీధిలలో ఎక్కడ చూసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నసందనంగా తయారయింది పేరు ఉన్న నాయకుల ఇంటి వీధుల్లో తప్ప ఇతర ఏ వీధికి వెళ్లిన దాఖలు కానరావు కనీసం దోమల సీజన్లో దోమల మందు కొట్టే వారే కూడా కరువయ్యారు వీటన్నిటిపై చర్యలు ఉండక వీటిమీద కోఆర్డినేషన్ చేసే వ్యక్తి సరిగ్గా ఉండలేకపోతు నిరక్ష ్యంగా మారిందని పలువురు మున్సిపల్ ప్రజలు చెప్తున్నరు

**యదేచ్ఛగా అక్రమాలు**

మున్సిపాలిటీలో ప్రతి వీధిలలో 33 ఫీట్ల బాటలు ఉండాలి కానీ కొంతమంది అక్రమంగా రోడ్లను ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారు రాత్రికి రాత్రే కొద్దిమంది రోడ్లు వేస్తున్నారు మరికొందరు ఆ రోడ్లను తవ్వుతున్నారు ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో వెంచర్లు చేసే వారు ప్రతి వెంచర్లో ఎకరాకు 4 భూమి తీయవలసి ఉండగా ఎక్కడ కూడా తీసిన దాఖలు లేవు తీయకపోవడంతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారుల లెక్కల ప్రకారం మున్సిపాలిటీలో వీధిలలో 33 ఫీట్ల రోడ్లు వేస్తేనే నిబంధన ప్రకారం ఆ వెంచర్ కు పర్మిషన్ ఇవ్వాలి కానీ తిరుమలగిరి మున్సిపాలిటీలో ఒక్క వెంచర్లకు నిబంధనలు పాటించరు ఉన్న బాటలోనే సరిపుచ్చుకుందామని అనుకుంటే ఆ వెంచర్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే టౌన్ ప్లానింగ్ అధికారులు పాటు వద్దకు వెళ్లి చూసి పర్మిషన్ ఇవ్వాలి కానీ టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడో ఉండి అవుట్సోర్సింగ్ పని చేసే వ్యక్తితో పర్మిషన్ ఇప్పియడంతో ఆ ఇల్లు నిర్మాణం నిబంధనల ప్రకారం సెట్టుబ్యాంక్ అయ్యి నిర్మాణం చేయవలసి ఉండడంతో సెట్ బ్యాక్ అయ్యి ఇల్లు నిర్మాణాలు చేపట్టాలి కానీ అలా నిర్మించకపోవడంతో పాటు రోడ్లను ఆక్రమిస్తున్నారు వీధిలోకి వచ్చి నిర్మాణాలు చేపడుతున్నారు దీనికి తోడు కోర్టులో కేసులో ఉన్న భూముల్లో కూడా ఇండ్లకు ఈ మున్సిపాలిటీలో ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇస్తారు సూర్యాపేట జనగామ రోడ్డు వైపు జరుగుతున్న ఇండ్ల నిర్మాణంలో ఒక్క ఇంటి నిర్మాణానికి లక్షల రూపాయలు తీసుకొని ఇంటి నిర్మాణాలు పర్మిషన్లు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు ఏ చిన్నపాటి వర్షం వచ్చిన వీధిలో నీళ్లు చేరి సూర్యాపేట జనగామ రోడ్డుపై మోకాళ్ళమంటి నీళ్లు చేరుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ నిబంధనలు అన్ని తుంగలోకి తొక్కి లక్షల రూపాయలు తీసుకుని పర్మిషన్లు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో లక్షల రూపాయలు చేతులు మారాయి అనే ఆరోపణలు ఉన్నాయి గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు కొద్దిమంది ప్రజాప్రతినిధుల ఒత్తిడికి లొంగి ఇష్టానుసారంగా పరిమిషన్లు ఇచ్చినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. మున్సిపాలిటీలో 30 ఫీట్ల రోడ్డు తీసేసి 12 ఫీట్ల రోడ్డును వేశారు దీనిపై మున్సిపల్ కమిషనర్ కు స్థానిక కౌన్సిలర్ సాయంతో ఆ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన ఏమాత్రం స్పందన లేదని ఆ వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు నిబంధనల ప్రకారం కనీసం 23 ఫీట్ల బాటైనా ఉండాలి కానీ అక్కడ 30 ఫీట్ల బాటలు తీసేసి 12 ఫీట్లు మాత్రమే ఉండడంతో దీని వెనకాల ఆంతర్యం ఏమిటని మున్సిపాలిటీ ప్రజలు అంటున్నారు వీటన్నిటిపై విచారణ చేసి పాతబాటనే పునరుద్ధించాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు

**మున్సిపాలిటీలో అంత ఇన్చార్జిల పాలనే.**

మున్సిపాలిటీకి ఎంతో ముఖ్య విభాగమైన టౌన్ ప్లానింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది మున్సిపాలిటీ ఏర్పడిన నుండి ఇప్పటివరకు రెగ్యులర్ టౌన్ ప్లానింగ్ అధికారి ఇప్పటివరకు అందరూ ఇన్చార్జిలే ఉండడంతో మున్సిపాలిటీలో పనిచేసే ఔట్సోర్సింగ్ లో పనిచేసే వ్యక్తులే టౌన్ ప్లానింగ్ విభాగాని చూస్తూ ఇంటి యజమానుల నుండి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి టౌన్ ప్లానింగ్ విభాగంలో అస్తవ్యస్తంగా ఉండడంతో కొద్దిమంది అక్రమార్కులు వెంచర్ల లో ఉన్న రోడ్లను ఆక్రమించుకుని అమ్మేస్తున్నారు అమ్మేయడమే కాకుండా మరికొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అలాంటి నిర్మాణాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణం పై ఇన్చార్జి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాదును చరవాణిలో వివరణ కోరగా ఆ కాలనీకి వెళ్లాలంటే నిజమైన బాట ఉంటే తొలగిస్తామని ఆయన చెప్పారు ఆ మాటకు సరైన ఆధారం లేకపోవడంతో మేము ఏమి చేయలేమని ఆయన అన్నారు నేను ఇన్చార్జిగా ఉన్నాను తిరుమలగిరి మున్సిపాలిటీలో నేను ఒకరోజు మాత్రమే డ్యూటీ ఉన్నందున పూర్తిగా చర్యలు తీసుకోలేకపోతున్నామని ఆయన చెప్పారు





## భారీ వర్షంతో కలిసి ముద్దైన ధాన్యం.

**తిరుమలగిరి మే3 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో అకాల వర్షంతో భారీ నష్టం జరిగింది. ఆదివారం సాయంత్రం ఒకసారి గా గాలి మెరుపులతో భారీ వర్షం రావడంతో ధాన్యం కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయినది. కొన్ని ప్రాంతాలలో వరదలలో ధాన్యం కొట్టుకుపోయాయి. సాయంత్రం టైం లో ఒక్కసారిగా వాతావరణం మార్పు చెంది భారీ వర్షం రావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయి వర్షానికి కొట్టకపోయాయని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సెంటర్లలో ధాన్యం పోసి నెల నుండి 20 రోజులు కావస్తున్నప్పటికీ కాంతాలు త్వరగా వెయ్యకపోవడంతో ఈనాడు అకాల వర్షానికి ధాన్యం తడిసిందని వారు తెలిపారు సమయానుకూలంగా కాంటాలు వేస్తే ధాన్యం తడిసి ఉండేది కాదని రైతులు పరువులు తెలిపారు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఇప్పటికైనా తడిసిన ధాన్యాన్ని తొందరలో కాంటాలు వేయాలని రైతులు కోరారు అదే కాకుండా మామిడాల తొండ జలాల్పురం గ్రామాలలో మామిడితోట లో మామిడి కాయలు మొత్తం రాలి పోవడం తో రైతుల కు బారి నష్టం జరిగింది. మామిడి రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని వారు కోరారు త్వరగా తడిసిన ధాన్యాన్ని కాంటాలు వేసి ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం..

**నూతనకల్... మే 03 ప్రభాత వార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం జరుగుతుందని గర్భిణీలు సాధారణ డెలివరీ అయి ఆరోగ్యవంతంగా ఉంటారని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పుల్లూరి రమ్య భర్త ఏకస్వామి శనివారం రాత్రి 11:30 కి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చి అడ్మిట్ అయ్యారు ఆదివారం ఉదయం 8:45 లకు సాధారణ డెలివరీ చేయడంతో రమ్య పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు శిశువు 2.2 కేజీల బరువుతో ఉండి తల్లి కూతుర్లు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్యాన్ని పొందినట్లయితే ప్రజలకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొంది ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్.ఎస్ చిన్ని, శైలజ, ప్రియాంక, నర్సింగ్ ఆఫీసర్ నాగమణి, ఆశా కార్యకర్త వెంకటమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత కల్పించాము.

### ఎస్పీ శ్రీ. కె నరసింహ.

**సూర్యాపేట, మే 03, ప్రభాతవార్త:**

నీట్ పరీక్షల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ ఏజన్సీ నిభందనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత కల్పించాము, పరీక్ష సామాగ్రి పత్రాల తరలింపులో అధికారులతో సమన్వయం చేసుకుని జాగ్రత్తలు తీసుకోవడం, జరిగిందనితెలిపారు. విద్యార్థులకు



ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు తీసుకున్నాం, ప్రత్యేకసిబ్బందిని, నియమించామని చెప్పారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.

## మైసమ్మ తల్లి పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

**జాజిరెడ్డిగూడెం, మే 03 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాడూరి రాంకోటి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, జిల్లా నాయకుడు మాజీ జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి



ఉపేందర్, మండలంలోని గ్రామ సర్పంచులు కర్నాటి వెంకన్న, నున్న యాదగిరి, మేడి వీరాస్వామి, బానోత్ సైదులు, వల్లపు గంగయ్య, కలకొట్ల శైలందర్, కేలోతు కాంతమ్మ హరిలాల్, మండల నాయకులు బొడ్డు సోమరాజు, పందిరి యుగంధర్, మిర్యాల వెంకన్న, యల్లంల రాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన పలువురు బాధిత లబ్ధిదారులకు ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు పొనగంటి రాము, ఫిరోజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ పతకాల రమేష్, సర్పంచ్ పూర్ణచందర్, దుర్గప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. కొనుగోలు జాప్యం.. రైతన్నకు కంటతడి

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటిపాలైన పంట

**ముదిగొండ, ప్రభాతవార్త, మే 3:**

ముదిగొండ మండలంలో అకాల వర్షం రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే ఆశతో రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూశారు. అయితే కొనుగోలు ప్రక్రియలో జాప్యం, లారీల కొరత కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన పంట ఆదివారం కురిసిన ఈదురుగాలులతో కూడిన అకాల వర్షానికి పూర్తిగా తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

రైతులు పంటను కోసి కాటాలు వేసి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలకు తరలించినప్పటికీ, సమయానికి లారీల్లో లోడ్ చేయకపోవడంతో మొక్కజొన్న వర్షానికి నీటిపాలైంది. మరికొందరు రైతులు కాటాలు వేయకముందే పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలుపై ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆకస్మికంగా కురిసిన వర్షంతో పంట తడిసి నాణ్యత కోల్పోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

అకాల వర్షానికి పంటపై కప్పిన పట్టాలు కూడా ఈదురుగాలుల ధాటికి ఎగిరిపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొత్తం నేలపాలైంది. దీంతో ఏం చేయాలో తెలియని దుస్థితిలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెరిగి, దిగుబడి ఆశించినంతగా లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ వర్షం మరింత కుదేలుచేసిందని రైతులు వాపోతున్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం?..

రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేసి భద్రపరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడం, లారీలను సమయానికి అందుబాటులో ఉంచకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




# కిల్లర్ డాగ్స్

**జీవాలకు ముప్పు..**
**రాత్రి దాడులు ..పగలు రోధనలు**
**దోడ్లల్లో దాడులు**
**కాపరుల గుండెల్లో గాయాలు**
**గొర్రెలను కోరిక చంపుతున్న కుక్కలు**
**రోడ్డున పడుతున్న గొర్రెల కాపర్లు**
**ఓదార్పులు.. పరామర్శ లే**
**బాధిత కుటుంబాలకు దక్కని చిల్లిగవ్వ**
**అడవి జంతువులకు పరిహారం ...**
**కుక్కల దాడులకు ఎందుకు వర్తించదు**
**పాలకులు మారుతున్న మారని గొల్ల ,కురుమల తలరాతలు**
**ప్రభుత్వం నుంచి అందని నయా పైసా పరిహారం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:

జిల్లాలో వీధి కుక్కల బెడద రోజు రోజుకు విపరీతంగా పెరిగి గొర్రెల కాపరుల బతుకుల్ని కుదేలు చేస్తోంది. గుంపులుగా తిరిగే కుక్కలు రాత్రి వేళల్లో దొడ్డుల్లోకి చొరబడి మందలపై దాడులు చేయడం నిత్యకృత్యమైపోయింది. ఒక్కో దాడిలోనే పదుల సంఖ్యలో గొర్రెలను కొరికి చంపడం, మరికొన్ని తీవ్రంగా గాయపరచడం వల్ల పశుపోషకులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, ఆత్మకూరు మండలాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఈ దాడులు ఎక్కువగా నమోదవుతున్నాయి.గొర్రెల పెంపకం ద్వారానే జీవనాధారం కొనసాగిస్తున్న గొల్ల కురుమ కుటుంబాలకు ఈ పరిణామం భయానకంగా మారింది. ఒక్కో గొర్రె మార్కెట్ విలువ రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఉండగా, ఒకే రాత్రిలో 15 నుంచి 30 గొర్రెల వరకు చనిపోవడంతో ఒక్క కుటుంబానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఇటీవల మోట కొండూరు మండల పరిధిలోని ఓ గ్రామంలో జరిగిన దాడిలో 25కు పైగా గొర్రెలు మృతి చెందగా, మరో గ్రామంలో 18 గొర్రెలు చనిపోయిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. పలు చోట్ల గాయపడిన గొర్రెలు కూడా తరువాతి రోజుల్లో చనిపోవడం వల్ల నష్టం మరింత పెరుగుతోందని కాపరులు చెబుతున్నారు.ఈ దాడులు ఎక్కువగా అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జరుగుతున్నాయి. కాపరులు నిద్రలో ఉండగా కుక్కల గుంపులు మెల్లగా దొడ్డుల్లోకి చొరబడి గొర్రెలపై దాడి చేసి చంపి పారిపోతున్నాయి. ఉదయం లేచిన కాపరులకు మిగిలేది రక్తపు మడుగుల్లో పడి ఉన్న గొర్రెల శవాలే. ఈ దృశ్యాలు చూసి కాపరులు మానసికంగా కుంగిపోతున్నారు. కొందరు కాపరులు రాత్రిళ్లు నిద్రపోకుండా కాపలా కాస్తున్నా, గుంపులుగా వచ్చే కుక్కలను తరిమికొట్టడం కష్టంగా మారింది.

**మూగజీవాలపైనే కాకుండా....**

పశువులపై దాడులు మాత్రమే కాకుండా, గ్రామాల్లో చిన్నపిల్లలు, వృద్ధులపై కూడా కుక్కలు దాడి చేసే ఘటనలు పెరుగుతున్నాయి. దీంతో గ్రామస్థుల్లో భయం నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు కూడా భయంతో బయటకు రావడానికి వెనుకాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అయినప్పటికీ కుక్కల నియంత్రణపై సంబంధిత శాఖలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.దాడులు జరిగిన ప్రతిసారీ స్థానిక నాయకులు వచ్చి పరామర్శలు చేయడం, ఓదార్పు మాటలు చెప్పడం తప్ప శాశ్వతంగా ఆపద కాలంలో అక్కున చేర్చుకునేలా చట్టసభల్లో గళం విప్పి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా పోరాడడం లేదని గొల్ల కురుమ కుటుంబాలు తీవ్రంగా దుమ్మెత్తి పోస్తున్నారు .అడవి జంతువుల దాడుల్లో పశువులు చనిపోతే పరిహారం ఇచ్చే ప్రభుత్వం, వీధి కుక్కల దాడుల విషయంలో ఎందుకు నిరక్ష      ్యం వహిస్తోందని ప్రశ్నిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా కేవలం పంచనామాలతో పరిమితం అవుతున్నారే తప్ప బాధితులకు ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కుదేలవుతున్న జీవాలా పెంపకం...**

అప్పులు చేసి గొర్రెలను కొనుగోలు చేసిన కాపరులు ఈ దాడులతో పూర్తిగా కుదేలవుతున్నారు. బ్యాంకులు, ప్రైవేటు రుణదాతల నుంచి తీసుకున్న అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడడంతో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి. కొందరు కాపరులు తమ వృత్తినే వదిలేయాలనే ఆలోచనలో పడినట్లు సమాచారం. పశుపోషణ రంగం క్రమంగా సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పాలకులు మారినా గొల్ల కురుమల పరిస్థితి మాత్రం మారడం లేదని పశుపోషకులు మండిపడుతున్నారు. ఎన్నో సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం దొరకలేదని చెబుతున్నారు. గ్రామాల్లో కుక్కల సంఖ్య నియంత్రణకు స్టెరిలైజేషన్ కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ డ్రైవులు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.చనిపోయిన ప్రతి గొర్రెకు కనీసం రూ.10 వేల పరిహారం ప్రకటించాలని, వీధి కుక్కల దాడులను కూడా కవరించేలా పశు బీమా పథకాన్ని విస్తరించాలని, గ్రామ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కుక్కల బెడదను నియంత్రించాలని పశుపోషకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఇది కేవలం గొర్రెల మృతి సమస్య మాత్రమే కాకుండా వందలాది కుటుంబాల జీవనాధారాన్ని కూల్చివేస్తున్న తీవ్రమైన సామాజిక సమస్యగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే గొల్ల కురుమల బతుకులు మరింత సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. బాధిత కుటుంబాలను అక్కున చేర్చుకునే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని పశుపోషకులు గట్టిగా చెబుతున్నారు.

**కుక్కల దాడిలో రోడ్డున పడ్డ కుటుంబాలు మచ్చుకు కొన్ని..**

యాదాద్రి భువనగిరి జిల్లాలో కుక్కల దాడులు రోజురోజుకు మీతి మీరుతూనే ఉన్నాయి . యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో ఏప్రిల్ 5 2025న బండ నరసయ్య, వెంకన్న, సైదులు అనే గొర్రెల కాపారులకు చెందిన మందలపై కుక్కలు దాడి 100 గొర్రెలను కొరికి చంపాయి. గత సంవత్సరం ఆగస్టు 6న ఆలేరు మండల కేంద్రంలోని ఎగ్గిరిసంపత్ కు చెందిన 100 గొర్రెలను దొడ్డిలో కుక్కలు దాడులు చేసి కొరికి చంపాయి. చిట్యాల మండలం వెల్మినేడుగ్రామంలో చెందిన 30 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపాయి. మోట కొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో ముసుకు పెంటారెడ్డికి చెందిన 13 గొర్రెలను కుక్కలు కొరికి చంపాయి. రాజాపేట మండలం నిమ్మల గ్రామంలో ముక్కోటి బాల నర్సయ్యకు చెందిన 15 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపాయి. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో మందుల ఐలయ్య అనే గొర్రెల కాపరికి చెందిన 35 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపాయి. సోమవారం మోటకొండూరు మండలం లో కంకల బీరయ్య కి చెందిన 15 గొర్రెలను, అరేగూడెం గ్రామానికి చెందిన మారబోయిన జాంగిర్ కి చెందిన 14 గొర్రెలను కుక్కలు దాడులు చేసి చంపాయి. గత సంవత్సరం మార్చి నెలలో యాదగిరిగుట్ట మండలం దాతరపల్లిలో గుంటి మల్లయ్యకు చెందిన 20 గొర్రెలను కుక్కలు కొరికి చంపాయి. మోటకొండూరు మండల కేంద్రంలో భూమండల శ్రీశైలం ముత్యాలకు చెందిన 70 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోవడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డట్లయింది .సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడ గ్రామంలో దాయం రవీందర్ అనే దివాలా కాపరికి చెందిన 100 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని బోరున విలపించిన పాలకుల నుంచి బాధిత కుటుంబాలకు నయా పైసా నష్టపరిహారం అందిన దాఖలాలు లేవు.



# రైతులు కదిలితేనే కొనుగోలు కేంద్రాల నుంచి బస్తాలు కదులుతాయి

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని

బోనకల్, ప్రభాతవార్త:



రైతులు కదిలి రోడ్డు ఎక్కితేనే కొనుగోలు కేంద్రాల నుంచి బస్తాలు కదులుతాయని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్రావు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీ      ్మపురం, రావినూతల సొసైటీల పరిధిలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి లారీల కొరతతో కల్లాల్లోనే ఉన్న మొక్కజొన్న బస్తాలను రైతుసంఘం నాయకులు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు వారు పడుతున్న ఇబ్బందులను రైతుసంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్ళారు. ప్రభుత్వం సరఫరా



చేయాల్సిన గోనె సంచులను తామే కొనుగోలు చేశామని, చివరికి లారీలను కూడా రైతులనే తీసుకురమ్మంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పోరాటం ఫలితంగానే కొనుగోలు కేంద్రాలు చ్చినట్లు తెలిపారు. ముగ్గురు మంత్రులు ఉన్నారని వారికి రైతుల గోడు పట్టాదా అని విమర్శించారు. లాలీ డ్రైవర్ ఎగుమతి చేయడానికి క్వింటాకు 80రూ ఆధనంగా లారీ యజమానులకు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ మండల పరిధిలో వేలాది బస్తాలు కాంటాలు వేసి కల్లాల్లో ఉన్నాయని లారీలు రాక ఆకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు. తక్షణమే అధికారులు, మంత్రులు కొనుగోలు కేంద్రాలలో ఉన్న బస్తాలను గోదాం లకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మదిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు నాయకులు మడిపల్లి గోపాలరావు, కిలారు సురేష్ సర్పంచ్ మందా కరుణ మాదినేని వీరభద్రం గుగులోతు నరేష్ గుడ్లూరు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల అక్రమాల పై విచారణ చేపట్టాలి

**కొత్తగూడ, మే 3, ప్రభాతవార్త**

కొత్తగూడ, గంగారం మండలాల్లో   వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లో రైతు బలి అవుతున్నాడని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై అధికారులు సమగ్ర విచారణ చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలి

## స్నేహపూర్వక వాతావరణంలో ప్రతిభను నిరూపించుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం, మే 3 (ప్రభాతవార్త):






యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలని, అప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆదివారం స్టాలిన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి ప్రీమియర్ లీగ్ సెషన్2 క్రికెట్ టోర్నమెంటును కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే యువత జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ మైదానంలో నిజమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున క్రీడాకారులు ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మైదానంలో స్నేహపూర్వక వాతావరణంలో ఆడుతూ ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభను నిరూపించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, యువతలో ఐక్యతను పెంపొందించడానికి దోహదపడతాయని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 50 డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, నిర్వాహక కమిటీ సభ్యులు స్టాలిన్, జేమ్స్, అజయ్, చక్రధర్, బిట్టు, సాయి, అజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడంలో పాలకులు విఫలం

## దేశ పునర్నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

## అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్

కొత్తగూడెం టౌన్, మే 3 (ప్రభాతవార్త):



పేదలకు మెరుగైన ఉచిత విద్య, వైద్యం అందించడంలో నేటి పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, వీటి సాధన కోసం సమాఖ్య నిరంతరం ఉద్యమిస్తుందని, శాస్త్రీయ విద్య, ఉపాధి గ్యారంటీ కోసం యువత నిరంతరం పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫహీమ్ సమాఖ్య జెండాను ఆవిష్కరించి యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాదిగా యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం రాజీలేకుండా పోరాడుతున్న ఏకైక సంస్థ ఏఐవైఎఫ్ మాత్రమేనన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని పోరాడి సాధించిన ఘనత తమ సంస్థదేనని గుర్తుచేశారు. దేశ పునర్నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, యువతరం మేల్కొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా కదలాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. యువతకు కావాల్సిన ఉపాధి మార్గాలను ప్రభుత్వం చూపడం లేదని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, రౌతో సురేష్, రణధీర్, కొంచెర్ల రాకేష్, నాదీమ్, కామల్, కొయ్యడ రవి, నాగరాజు, వినయ్ కుమార్, వంశీ, సంజయ్, శ్రీకాంత్, సన్నీ, అశ్ఫ్, చిన్ను, దుర్గ, శివ, హుజఫా, అన్వేష్, సెల్వార్ స్టార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరామ స్వామి దేవాలయంలో ప్రతిష్టా మహోత్సవాలు

పాల్వంచ టౌన్, మే 3, (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణంలోని సంజయ్ నగర్ (48వ డివిజన్)లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ దాసాంజనేయ స్వామి జీవధ్వజం (ధ్వజస్తంభం), శిఖరయంత్రం విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆదివారం పాంచరాత్రాగమ పండితులు శ్రీ కందాళ సింహాద్రి ఆనంద కుమారాచార్యుల ఆధ్వర్యంలో కుంభప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ఠ, కుంభ, గో, జ్వాల, దర్పణ, కన్యా దర్శనాలు, ప్రథమ దర్శనం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, గ్రామ పెద్దలు కంచర్ల బాలకృష్ణ, బుడగం సునీల్, గాజుల సుధాకర్, దొనికెన రాము, బొల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో భక్తుల రద్దీ

పాల్వంచ టౌన్, మే 3, (ప్రభాతవార్త):





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నమోదైంది. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే పరిసర గ్రామాలు, జిల్లా నలుమూలలు, ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. ఆలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే అన్నప్రాశనాలు, వాహనపూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు, కనుములు వంటి మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాదం, మంచినీటి వసతి వంటి ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీకుమారి తెలిపారు. కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినట్లు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ఏఐయూకేఎస్ జాతీయ మహాసభలకు పిలుపు

పాల్వంచ టౌన్, మే 3, (ప్రభాతవార్త):



ఇల్లందు పట్టణంలో ఈ నెల 11, 12, 13 తేదీలలో జరగనున్న ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయూకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్వంచలోని స్థానిక టీయూసీఐ కార్యాలయం వద్ద గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ, దేశంలోని 16 రాష్ట్రాల నుండి రైతులు, ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా రైతు సంఘం ఎస్కేయం నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఆల్ ఇండియా రైతు కన్వీనర్ విమల్ త్రివేది, అస్సాం రాష్ట్రానికి చెందిన కృష్ణ గోగోయ్, కర్ణాటక రైతు సంఘం నాయకులు డీహెచ్ పూజార్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. దేశంలో రైతులు తీవ్రమైన సంక్షోభాలను ఎదుర్కొంటున్నారని, రోజుకు సుమారు 40 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, రైతు కుటుంబాలలో సగానికి పైగా అప్పుల బారిన పడ్డాయని తెలిపారు. భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంటూ, ఆ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని కోరారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టబద్ధ హామీ కల్పించాలని, రైతాంగం ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ పాల్వంచ డివిజన్ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, కృష్ణ జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన హేమకు ఘన సన్మానం

పాల్వంచ టౌన్ ,మే 03(ప్రభాతవార్త):

ప్రశాంతనగర్‌లో స్టేట్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన బ్లాక్ బెల్ట్ ప్రో విద్యార్థిని హేమకు ఘన సన్మానం జరిగింది. స్థానిక కార్పొరేటర్ భవిత హేమను అభినందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా భవిత మాట్లాడుతూ, హేమ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ వాసులు హేమ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ఐఎన్టీయూసీ నగర కార్యదర్శిగా సయ్యద్ సాభీర్



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 03:** ఐఎన్టీయూసి ఖమ్మం నగర కార్యదర్శి గా సయ్యద్ సాబీర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నియమించారు.ఐ ఎన్ టి యు సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నగర ఐ ఎన్ టీ యు సి కమిటీలో సయ్యద్ సాబేర్ ను జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు నియమించారు సంబంధిత ఆర్డర్ కాపీ ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాగండ్ల దీపక్ చౌదరి అందచేశారు.




# అంగరంగ వైభవంగా గోదావరి మాత నదిహారతి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ప్రజలు మరియు భక్తుల ఆదరాభిమానాలతో గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం పరాభవ నామ సంవత్సరం వైశాఖ మాసం శుక్లపక్షం విదియనాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయములో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో వైశాఖమాసం శుక్లపక్షం విదియ సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు జైశ్రీరామయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా





ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రామాచార్యులు, తేజ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.అంతకుముందు బూర్గంపాడు మండలం సారపాక శ్రీ చైతన్య పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విహారిక క్లాసికల్ డాన్స్ ను ప్రేక్షకులు వీక్షించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు పవన్ కుమార్ శర్మ, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, ఫణి కుమార్ శర్మ, సత్య ప్రసాద్ శర్మ, తేజ శర్మ, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మే 4న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### 93 కంపెనీల భాగస్వామ్యంతో 4000కుపైగా ఉద్యోగ అవకాశాలు లభ్యం

**ఖమ్మం మే 3, ప్రభాతవార్త:** ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మే 4న ఉదయం 9 గంటల నుండి ఎస్.ఆర్.గార్డెన్స్, ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 93 కంపెనీలు పాల్గొంటున్నాయని, 4000కు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా, తయారీ, మార్కెటింగ్, టెలికమ్యూనికేషన్, కస్టమర్ కేర్, లాజిస్టిక్స్ తదితర విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.జిల్లాలోని యువతకు నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం ఈ జాబ్ మేళా ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ నేపథ్యంలో 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, శిక్షితులు, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ తదితర అర్హతలు కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులుతమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు, వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏకాత్మత, సేవాగుణం వికసింప చేసేందుకై హిందూ సమ్మేళనం

### చిన్న అరుణాచలం శివనాగస్వామి



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 3:** హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మతా భావన, స్వధర్మం పట్ల అంకిత భావం, సేవాగుణాన్ని వికసింప చేసేందుకు ప్రజల భాగస్వామ్యంతో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చిన్న అరుణాచలం శివనాగస్వామి తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ భారతదేశానికి హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం ఆత్మ లాంటివని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యం చేయడం ద్వారా దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. కుటుంబ ధర్మాన్ని కాపాడటం కోసం దేవాలయాలకు వెళ్లాలని కోరారు. కుటుంబం ఆచరించాల్సిన ఆచారాలు, పద్ధతులు భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం విభాగ్ కార్యవహ చేపూరి రామచంద్రరావు మాట్లాడుతూ కులాలు, ప్రాంతాలు, వృత్తులు వేరైనా అంతా ఏకమై హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అనే నినాదాలతో సభ మార్మోగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులందరికీ ఉచితంగా రుద్రాక్షలు, భద్రాచలం రాములవారి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవికా సమితి ప్రాంత కుటుంబ ప్రభోధన్ ప్రముఖ్ షాహమీర్ జ్యోతిర్మయి, హిందూ ధర్మం కోసం పాటుపడే కాళ్లూరి వెంకటేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, వందనపు కమలాకర్, ఇజ్జాడి మురళీకృష్ణ, చొప్పకట్ల చంద్రశేఖర్ శర్మ, వార హనుమంతరావు, శివాజీ, యలమద్ది సాయి కృష్ణ, మద్దిభోయిన నాగరాజు, మోదుగు శివ, బొమ్మశెట్టి వెంకటేశ్వర్లు, చెంగల నరసింహారావు, జిల్లా కార్యవాహ సోడే శ్రీరామ్, వెంకటేశ్వర్లు, నందమూరి వెంకటేష్, జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ వల్లభనేని నాగేశ్వరావు తో పాటు హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

### -ఐటిడిఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి



**భద్రాచలం ప్రభాతవార్త:** సోమవారం డివిజన్ ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం మరియు వ్యక్తిగత సమస్యలతోపాటు డివిజన్లోని వివిధ రకాల సమస్యల గురించి ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ, సంబంధిత డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి**

**కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలి**

**బిఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి**



**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 03;**

మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య తోపాటు బీఆర్ఎస్ నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. యార్డులో కొనసాగుతున్న కొనుగోలు ప్రక్రియను సమీక్షిస్తూ,ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ధాన్యం తూకం ఆలస్యం, తేమ శాతం కొలతలో ఇబ్బందులు, చెల్లింపుల ఆలస్యం వంటి అంశాలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోలు ప్రక్రియ లేకపోవడం వల్ల యార్డుల్లో రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ,రైతులు యార్డుల్లో ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,తూకం, తేమ శాతం విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ,కాటా పెట్టిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే లోడ్ చేసి మిల్లర్లకు పంపాలని,యార్డుల్లో ధాన్యం పేరుకుపోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ఆలస్యాలను అధికారులు వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతతో పనులు నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే ప్రభుత్వం,అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను పెద్దఎత్తున సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఉప సర్పంచ్ చల్లమల్ల శివారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాటి మన్మధ రెడ్డి, రామగిరి భాస్కర్, రామాచారి,బిక్షం రెడ్డి,చిన్నూరి రమేశ్,సుడి వీరారెడ్డి,శ్యామల పుల్లారెడ్డి, తదితర నాయకులు, రైతులు కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు అశ్వాపురం మండల బిఆర్ఎస్ మహా ధర్నా

**రైతు సమస్యలపై గళమెత్తనున్న బిఆర్ఎస్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 03:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులపై వ్యవహరిస్తున్న నిరక్ష్య ధోరణికి,రైతుల ధాన్యం కొనుగోళ్లపై అవలంభిస్తున్న విధానానికి వ్యతిరేకంగా మే 4 (సోమవారం ) న అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి దాదాపు నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై జాప్యం చేస్తుందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని ఆయన అన్నారు.నిర్ణీత తేమ శాతానికి వచ్చిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయక ఎఫ్ఎక్యూ ప్రామాణికాల పేరిట కొర్రీలు పెడుతూ రైతులను నష్టపరిచేలా ఈ ప్రభుత్వ తీరు ఉందని, రైతులు ధాన్యం కొనుగోలు లేక అరిగోసలు పడుతున్నా, ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వారన్నారు. నిద్రావస్థలో ఉన్న ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపటానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా జరిగే ఈ కార్యక్రమంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 03:**

అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన చామంచుల శ్రీనివాసరావు వెంకటలక్ష్మి దంపతుల కూతుళ్లు భువన మరియు సాయి ప్రసన్నల ఓణీల అలంకరణ వేడుకలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాలికలకు ఆశీస్సులు అందించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి,ఒరుగంటి రమేష్ బాబు,బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, ఏనుగు కృష్ణారెడ్డి,బిక్కసాని సత్యనారాయణ,అక్కిన శ్రీను, ఓబిలినేని శ్రీలత, పర్శబోయిన రాధాకృష్ణ, తూము వీరరాఘవులు మొగిళ్ళ పెద్ద వీరారెడ్డి, కొండాబత్తుల ఉపేందర్, బచ్చు వెంకటరమణ,బరాజు సంపత్,మాదిరెడ్డి వెంకటరెడ్డి,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, ప్రభాతవార్త మే 03:**

అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు గద్దె దుర్గ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్త ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లంకమల్ల కొండలరావు, ఏనుగు కృష్ణారెడ్డి, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం

**పంటను కాపాడుకోవడానికి రైతన్నల తిప్పలు**

**పినపాక,ప్రభాతవార్త, మే 03:**





మండల వ్యాప్తంగా ఆదివారం గాలి వాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వచ్చిన గాలి దుమారానికి ప్రధాన రహదారులు గ్రామాలలో రోడ్ల పక్కన చెట్లు కొమ్ములు విరిగి రవాణాకు అంతరాయం కలిగింది.మరికొన్ని చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫరలు, విద్యుత్ వైర్లు తెగి విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంది. ధాన్యం పండించిన రైతులు ఒక్కసారిగా వచ్చిన గాలి వాన దుమారానికి తమ పంటను కాపాడుకోవడానికి నానా ఇబ్బందులు పడ్డారు.ప్రధాన రహదారుల వెంట ఉన్న చెట్లు గాలికి పడిపోయి వాహనల రాకపోకలలో అంతరాయం ఏర్పడింది. గాలి దుమారానికి విరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేసే విద్యుత్ పునరుద్ధరణకు విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. మామిడి తోట రైతులు గాలివానకు మామిడికాయలు రాలి ఆర్థికంగా నష్టం చవిచూశారు.

## బీటీపీఎస్ బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలలు తీసుకోవాలి

**యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజా ఆందోళన తప్పదు**

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా)**

**మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 03:**




భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్ )యాజమాన్యం బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు ఆయన ఆదివారం మణుగూరు లో విలేకరుల తో మాట్లాడారు. ఒకపక్క పొల్యూషన్ తోటే ప్రజలు ఇబ్బంది పడుతుంటే, గాలి వీచినప్పుడల్లా బూడిద చెరువులోని బూడిద మొత్తం గ్రామాలను నింపుతుందన్నారు. ఇట్టి విషయాన్ని గతంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పుడు వాటర్ స్ప్రే చేసి బూడిద లేవకుండా గ్రామాలకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. వరుస గా మూడు రోజుల నుంచి వీచిన గాలులకు బూడిద మొత్తం గ్రామాలను కమ్మేసింది అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దీనిపై దృష్టి పెట్టి బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. యాజమాన్యం నిరక్ష్యం ప్రదర్శిస్తే ప్రజా ఆందోళన తప్పదని ఆయన తెలిపారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం కోసం స్థానిక పెన్షనర్ భవన్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై, మోడీ మూడవసారి ప్రధాని అయిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వస్తున్న సందర్భంగా 8,000 కోట్ల ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అలాగే సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారని, అందుకు జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా నుండి సుమారు 3 వేల మంది పాల్గొనాలని, అందులో ఇల్లందు నియోజకవర్గం నుండి కూడా పెద్దఎత్తున తరలి రావాలని, ప్రతి మండల అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు ఈ బహిరంగ సభ నాంది అవుతుందని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మావునూరి మాధవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు పెద్దబోయిన సునీత, ఇల్లందు మండల అధ్యక్షుడు బట్టు రమేష్, పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, టేకులపల్లి మండల అధ్యక్షుడు శంభు నాయక్, బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, గార్ల మండల అధ్యక్షుడు శివకృష్ణ, కామేపల్లి నుండి జాలే శ్రీను, ధార్మసోత్ రాము, శాసనాల రామయ్య, శివకుమార్ ఖండేల్ వాల్, పుణ్య నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో మానవీయ స్పర్శ

### తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన ఆర్టీసీ సిబ్బంది



**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**
ఆదివారం నర్సంపేటలో జరిగిన ఒక మానవీయ కార్యక్రమం హృదయాలను కదిలించింది. టిజిఎస్ ఆర్టిసి సమ్మె కాలంలో అశువులు బాసిన నర్సంపేట డిపో డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఇల్లందు డిపో ఉద్యోగులు మర్చిపోకుండా ఆదుకోవడం వారి వృత్తిపరమైన బంధాన్ని, మానవత్వాన్ని ప్రతిబింబించింది. దివంగత కోలా శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇల్లందు డిపో సిబ్బంది, తమ తరఫున రూ. 26,000 నగదు సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలబడటం ద్వారా వారు గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సునీత (ఇల్లందు డిపో ఇంచార్జ్), వేమూరి నాగరాజు (సిస్టమ్ సూపర్ వైజర్), ఇమ్మడి వెంకటేశ్వర్లు (డ్రైవర్) తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి మానవీయ చర్యలు బాధిత కుటుంబానికి కొంతైనా ధైర్యాన్ని, భరోసాను అందిస్తాయి. కోలా శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతం చిట్టీలు ఇవ్వాలి




**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**
ఇల్లందులో ఆదివారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ (అనుబంధం) ఇల్లందు బ్రాంచ్ ముఖ్యుల సమావేశం భూక్య రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు మాట్లాడుతూ, సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల 2025-2026 కాలం ముగిసినా, ప్రతి నెల జీతం నుండి సీఎంపీఎఫ్ కట్ చేస్తున్నప్పటికీ ఆ మొత్తాలు కార్మికుల ఖాతాల్లో జమ కావడం లేదని ఆరోపించారు. దీంతో కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. ఇల్లందులో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు తమ జీతం వివరాలు స్పష్టంగా తెలియడం లేదని, నెలలో ఎన్ని మస్టర్లు చేశారో, సీఎంపీఎఫ్, పెన్షన్, కాంట్రిబ్యూషన్ ఎంత కట్ అవుతున్నాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. కాంట్రాక్టర్లు మొత్తంగా జీతాన్ని తమ ఖాతాల్లో వేసి చెల్లించడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సింగరేణి ఇతర డివిజన్లలో ఇస్తున్నట్లే ఇల్లందులో కూడా ప్రతి నెల జీతం చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివల్ల సంస్థకు అదనపు ఖర్చు ఏమీ ఉండదని తెలిపారు. వెంటనే జీఎం జోక్యం చేసుకుని కాంట్రాక్ట్ కార్మికుల జీతం చిట్టీలు, సీఎంపీఎఫ్ జమల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శివ మహేష్, సుందర్, రవి, హుస్సేన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో లైవ్ సర్జరీ సీపీడీ

## తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం డా. బంగారి స్వామి





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రెనే నీ రీప్లేస్‌మెంట్ లైవ్ సర్జరీ సీపీడీ – 2026" కార్యక్రమం విజయవంతమైంది. వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై అవగాహన కల్పించేందుకు కరీంనగర్ లో నిర్వహించిన ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 220 మంది ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా రెనే హాస్పిటల్‌లో ఆరు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్రిధా హోటల్స్‌లోని ఉత్సవ్ హాల్‌కు ప్రత్యక్ష ప్రసారం చేశారు. అక్కడ ఉన్న వైద్యులు ఈ శస్త్రచికిత్సలను వీక్షి స్తూ, నిపుణులైన సర్జన్ల నుండి విలువైన సూచనలు, మెళకువలను తెలుసుకున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో నిరంతర అభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి లైవ్ సర్జరీల ద్వారా యువ వైద్యులకు మంచి అవగాహన లభిస్తుందని పేర్కొన్నారు. అతిథులుగా డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ రజిని ప్రియదర్శిని పాల్గొన్నారు. రెనే హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో హైదరాబాద్ మినహా, రోబోటిక్ విధానంలో మోకాలి కీలు మార్పిడి చికిత్సను కేవలం రెనే హాస్పిటల్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో ఖరీదైన ఈ చికిత్సను మన ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ బంగారి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ రత్నాకర్ రావు, డాక్టర్ కృష్ణ కిరణ్, డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, డాక్టర్ అఖిల సుందర్, కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, తానా కరీంనగర్ కోశాధికారి డాక్టర్ వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**




శ్రీ వెంకరేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, తిప్పర్తి రమాదేవి తదితరులు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ సమితి బాధ్యులు, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి జాతర..

**మానకొండూరు, ప్రభాతవార్త :**
మానకొండూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమం వైభవంగా జరిగింది. జాతరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కరీంనగర్ పట్టణం నుండి, తిమ్మాపూర్ మండలం నుండి ప్రజలు తరలివచ్చారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి జాతరలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మార్కెట్ చైర్మన్ మత్రి ఓదెలు, జగ్గయ్యపల్లి, మానకొండూర్ సర్పంచ్ పాకాల వందన రెడ్డి, తాళ్లపల్లి వర్షిని శేఖర్ గౌడ్, నందగిరి రవీంద్ర చారి, దవ్వ శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఏగాపుల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు, నెల్లి మురళి, కొండ్ర సురేష్, పాల్గొన్నారు.





# సింగరేణిలో ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

## హాజరై జెండా ఎగరేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా...

సత్తుపల్లి మే 3 ప్రభాతవార్త:





కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్ టి యు సి 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని ఆదివారం ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైసత్తుపల్లి పివిఎన్ఆర్ సెంటెనరీ కాలనీలో ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన ఐఎన్ టి యూసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పివిఎన్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఐ ఎన్ టి యూ సి జెండా నుఎమ్మెల్యేఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా,మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే ఐఎన్టియుసిఆవిర్భవించిందని,కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిందని, కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి వాటిని సాధించిందని,ఐఎన్ టి యూసీని కొనియాడారు. భారతదేశంలోనే మూడు కోట్ల 50 లక్షలకు పైగా సభ్యత్వం కలిగిన అతిపెద్ద యూనియన్ ఐ ఎన్ టి యు సి అని కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కులు సాధించడానికి ఐ ఎన్ టియు సి ఎప్పుడు ముందుంటుందని ఎమ్మెల్యే ఈసందర్భంగాతెలియజేశారు.అలాగే వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సూచన మేరకు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కే శ్రీధర్ అధ్యక్షతన జేవిఆర్ ఓసి లో, ఫీట్ సెక్రెటరీ బాలాజీ అధ్యక్షతన కిష్టారం ఓసి లో , అలాగే జె వి ఆర్ సి హెచ్ పి లో పిట్ సెక్రటరీ నగేష్ అధ్యక్షతన ఐ ఎన్ టి యుసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆవిర్భావ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ నాగప్రకాష్, బ్రాంచ్నాయకులు సందీప్, హరికుమార్, మాలోత్ అశోక్,ఇక్బాల్, సుదర్శన్, వి.శ్రీనివాస్, గోపి, వెంకటేష్, హమీద్, వెంకటేశ్వర్లు, మోరే సుదర్శన్, రామచందర్,షడ్రక్ బాబు, కనకయ్య, బాలు, రాజ్ కుమార్,దాసరి శ్రీనివాస్, రవికాంత్, శ్రీకాంత్, రాజేందర్, సుకురు, షణ్ముఖ చారి,కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ సుభాని,దీపక్,శ్రీపాటి శ్రీను, శోభన్ బాబు, వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్ , పలువురు ఐ ఎన్ టియుసి ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మసక మబ్బులతో ఆకాశం వైపు చూస్తూ ఆందోళన చెందుతున్న రైతులు



**కల్లూరు, మే 03, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని పలు కొనుగోలు కేంద్రాలలో లారీలు రాక మరియు గన్ని సంచులు కొరతతో కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం నిలిచి ఉన్నవి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడి వి అక్కడే నిలిచి ఉన్నవి. వాతావరణంలో మార్పులు మసక మబ్బులు వ్యత్యాశాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ,పెద్ద కోరుకొండి, తెల్లగవరం ,మర్లపాడు, వెన్నవల్లి ,చిన్న కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి, సొసైటీ ,డిసిఎంఎస్, ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల కు గత వారం రోజులుగా,లారీలు రాక, గన్ని సంచులు లేక, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట వేసి వారం రోజులు గడిచిన లారీలు రాకపోవటంతో కల్లాల లోనే రైతులు కన్నీరు పెడుతున్నారు ,మరోవైపు గన్ని సంచులు లేకపోవడంతో కూడా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు లారీలు లోడు చేసిన ధాన్యం మిల్లులోనే రోజులు తరబడి నిలిచి ఉంటున్నాయి. అకాల వర్షాలు సమయంలో రైతులు ప్రతిరోజు ధాన్యంపై పరదాలను కప్పుతూఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు స్పీడ్ పెంచి రైతులకు గన్నేసంచులు లారీల కొరత తీర్చి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# అభయ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ చెన్నారెడ్డికి సన్మానం

పెనుబల్లి, మే 03, ప్రభాతవార్త:



అభయ ఎడ్యుకేషన్ సొసైటీ వి ఎం బంజర్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ వి చెన్నారెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వంగ నరసింహస్వామి గృహంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చంద్రు గొండ మండలం రాజాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి తిరువూరులో వైద్యశాలను నిర్వహిస్తూ ప్రతి ఆదివారం పెనుబల్లిలో ప్రజలకు అందుబాటులో తన వైద్య సేవలు అందించడం పట్లఎడ్యుకేషన్ సొసైటీ హర్షం వ్యక్తం చేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సేవలను మండల వాసులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చంద్రుపట్ల వెంకటేశ్వరరావు, దొడ్డా ముత్యం, నల్లమోతు సునీల, ఎస్కే హుస్సేన్, నాగు బండి రాజేష్, బోయినపల్లి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భద్రాచలంలో హిందూ సమ్మేళనం

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:




పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం జరిగిన ఈ మహాసభకు పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ముందుగా పిలుపునిచ్చి విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేసి, పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సభలో పాల్గొన్న పలువురు వక్తలు హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవడం, ధార్మిక విలువలను యువతకు చేరవేయడం అవసరమని పేర్కొన్నారు. చిన్ననాటి నుండే పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తూ, మన హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని తెలియ చేయాలన్నారు. వివిధ హిందూ సంస్థలు కలిసి నిర్వహించిన ఈ సమ్మేళనంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. ఈకార్యక్రమంలో అనఘానంద స్వామి, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, అహోబిలం మఠం నిర్వాహకులు కృష్ణ చైతన్య, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.




# రైతుల రక్తం తాగుతున్న రాబందుల రాజ్యం....

## చేతకాకపోతే గద్దె దిగండి!...

## ధాన్యాన్ని కొనుగోలు చెయ్యకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం...

### మాజీ ఎంఎల్ఏ, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు..

చంద్రుగొండ ప్రభాతవార్త:



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి కాదు.. దళారుల తొత్తు.చేతకాని దద్దమ్మ పాలనలో రైతులు నడిరోడ్డుపై అల్లాడుతున్నారు. వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనకపోతే ఆందోళన చేస్తామని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ, బీఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు నిప్పులు చెరిగారు. ఆదివారం చంద్రుగొండ మండలం దామరచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకుపోయిన ధాన్యపు రాశులను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు అక్కడి రైతుల గోడు విన్న మెచ్చా నాగేశ్వరరావు, కాంగ్రెస్ సర్కార్పై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మాయ మాటలకు బలైపోయి రైతులు నేడు కన్నీరు పెడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో ధాన్యం గింజ కూడా బయట పడకుండా కొనుగోలు చేసిన రోజులను గుర్తుచేసుకోండి. నేడు రైతుల కష్టం రాబందుల పాలవుతుంటే ఈ ప్రభుత్వానికి కళ్ళు కనబడటం లేదా? అధికారులకు చెవులు పనిచేయడం లేదా? అని ఘాటుగా ప్రశ్నించారు. రైతుబంధును ఎగ్గొట్టి, రైతుబీమాను పాతాళానికి తొక్కి, ఇప్పుడు పండించిన పంటను కూడా కొనకుండా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మండిపడ్డారు.ఇంత అసమర్థ పాలన అవసరమా? రైతులకు న్యాయం చేయడం చేతకాకపోతే తక్షణమే రాజీనామా చేసి తప్పుకోండి. మళ్ళీ కేసీఆర్ అధికారం అప్పగిస్తే నెల రోజుల్లోనే ఈ గందరగోళాన్ని చక్కదిద్ది రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తారుఅని హెచ్చరించారు. రైతులు ఆకలితో అలమటిస్తుంటే ప్రభుత్వం దళారులకు కొమ్ముకాయడం సిగ్గుచేటని, తక్షణమే కొనుగోలు ప్రక్రియ మొదలుపెట్టకపోతే బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున యుద్ధం ప్రకటిస్తామని, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు... రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ.. కష్టపడి పండించిన పంటను కాపాడుకోలేక చస్తున్నాం, ఈ ప్రభుత్వంలో మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు అని రోదించారు. అన్నదాతల కన్నీటి శాపం ఈ ప్రభుత్వానికి తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొనగండ్ల వెంకట రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దారా బాబు,సర్పంచ్లు ఇర్ప స్రవంతి,కొండెం కృష్ణ వేణి,ప్రవీణ్ ప్రకాశ్,ఉప సర్పంచ్ బాలు నాయక్,శ్రవణ్,మాజీ సర్పంచ్లు భూపతి రమేష్,అంజన్ రావు,మెడ మోహన్ రావు,నల్లమోతు వెంకట నారాయణ,సురా వెంకటేశ్వర్లు,వెంకట రత్నం,బీరకాయల వెంకటేశ్వరావు,దానికా మల్లేష్,ప్రసాద్,నరసింహ రావు,లక్ష్మణ్ రావు,భూపతి శ్రీను తదితరులు ఉన్నారు.



# నేడు ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు ధర్నాను జయప్రదం చెయ్యాలి.

## తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.

ఏన్కూరు,మే 03, ప్రభాతవార్త :

రైతులు పండించిన మొక్కజొన్న..ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ... నేడు( సోమవారం)ఖమ్మం కలెక్టరేట్ ముందు రైతు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రైతులకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన ఏన్కూరులోని గుడ్ల వెంకటేశ్వరరావు ఇంటి వద్ద రైతు సంఘం వై రా డివిజన్ కమిటీ సమావేశం రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా..బొంతు రాంబాబు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న దాన్యం కొ నుగోలు చే యడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన ఆరోపించారు.రైతులు పండించిన ధాన్యము మొత్తం కొను గోలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందని ఆయన ఆరో పించారు.వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా.. కింటాకు ఐదు నుంచి పది కేజీల వరకు తారం పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా రైతులు పండించిన మొక్క జొన్న కొ నుగోలులో కూడా ప్రభుత్వం వైఫల్యం కనబడుతుందని..తక్షణమే రైతులు పండించిన మొక్కజొ న్నలను కూడా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వైరా నియోజకవర్గ పరిధిలో భూము లు సాగు చేసు కుంటున్న రైతులకు 50 శాతం మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని మిగిలిన రైతులు కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని..పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం వలన రైతులకు రైతుబంధు రాక.. రైతు బీ మా వర్తించకపోగా..బ్యాంకు లోన్లు కూడా రాక.. ఎరువులు..విత్తనాలు కొనే సమయంలో కూడా పా స్ పుస్తకాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.కాబట్టి పహానిలో ఉండి..గత కొంతకాలంగా సాగులో ఉన్న రైతులందరికీ తక్షణమే పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన ప్ర భుత్వాన్ని డి మాండ్ చేశారు.దీనిపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రైతులకు పట్టా దారు పాసు పుస్తకాలు వచ్చే వరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజ న్ కార్యదర్శి దుగ్గి కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా లక్ష్మా,సీనీయర్ నాయకులు ఇంజం నాగభూష ణం,మహిళా రై తు జిల్లా కో కన్వీనర్ బొంతు సమత దొంతబోయిన నాగేశ్వరరావు,గుడ్ల వెంకటేశ్వరావు,కిలారు శ్రీని వాసరావు,కొంగర సుధాకర్,మల్లెంపాటి రామారావు,గుండా సత్యనారాయణ రెడ్డి, ఏర్పుల రాములు,తదితరులు పాల్గొన్నారు.



## జోగ్గూడెం లో నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణం

**8న శంకుస్థాపన మహోత్సవం ప్రత్యేక పూజలు చేసి శిథిలావస్థకు చేరిన ఆలయం**

**తొలగింపు పనులు చేపట్టిన గ్రామస్తులు**

కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోనూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మించనున్నారు.శిథిలావస్థకు చేరిన దేవాలయం ను తొలగించి దాని స్థానంలో నూతన దేవాలయం నిర్మించాలని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు సమిష్టిగా నిర్ణయించారు.ఈనెల 8న దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా సర్పంచ్ భూక్యా సైదమ్మ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్ నాయక్ ల ఆధ్వర్యం లో గ్రామస్తులు ఆదివారం గ్రామ దేవతలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బొడ్రాయి,ము త్యాలమ్మ తల్లి, గంగాభవాని అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తి శ్ర ద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఉన్న పాత హనుమాన్ దేవాలయం తొలగింపు పనులను చేప ట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సైదమ్మ, ఉప సర్పంచ్ జరపల అనిత, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, భూక్య లక్ష్మణ్ నాయక్, జరపల గణేష్ నాయక్, జరపల పుల్ సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ బట్టు శంకర్ నాయక్, హట్కర్ శంకర్ నాయక్, హట్కర్ పార్వతి,జరుపల రవీందర్, జర్పల భీముడు, జరపల హరిదాస్ నాయక్, జరపల చంద్రు నాయక్, జె.హేమ్లా, జె.తిలక్ తదితరులు పాల్గొన్నారు.



## తాటి ముంజలకు ప్రసిద్ధి తాళ్లగూడెం

**మండుతున్న ఎండలకు యమగిరాకి**

**చల్లదనం కోసం కొనుగోలు కొరకు ప్రయాణికులు, ప్రజలు పరుగో పరుగు...**

కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:

వేసవి తాపము నుండి ఉపశమనం కలిగించడంతో పాటు ప్రోటీన్లతో ఆరోగ్యానికి మేలు చేసే తాటి ముంజలకు కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం ప్రసిద్ధి. రోజురోజుకు మండుతున్న ఎండలకు తాటి ముంజలకు యమగిరాకి పెరిగింది.డజన్ ముంజలు రూ.100 పలుకుతున్నాయి.అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది తాటి ముంజల దిగుబడి గణనీయంగా తగ్గిందని తాటి ముంజల విక్రయదారుడు గాడేపల్లి ప్రభాకర్ ఆదివారం తెలిపారు.చల్ల దనాన్ని ఇచ్చే ముంజల కొనుగోలుకు ఇ ల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు, గ్రామస్తులు, మండల వాసులు పోటీ పడుతున్నట్లు తెలిపారు.భానుడి భగభగలకు తాళలేక జనం చల్లని ముంజల వైపు మొగ్గు చూపుతున్నారు.వేసవి తాపం నుంచి ఉపశ మనం కోసం వాహనదారులు సైతం ఆగి మరీ వీటిని కొనుగోలు చేస్తున్నారు.



## గృహప్రవేశ కార్యక్రమంలో రామ్ రెడ్డి సోదరులు, కాంగ్రెస్ నాయకులు

### పాత లింగాలలో పండుగ వాతావరణం

కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి లక్ష్మీ ్మ కాంత్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,ఏఐసీసీ కమిటీ సభ్యులు,సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరి కలయికతో పాత లింగాల గ్రామంలో పండుగ సందడి నెలకొన్నది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు,మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, రామ్ రెడ్డి ప్రదీప్ రెడ్డి, రామ్ రెడ్డి భాస్కర్ రెడ్డి, విక్రం రెడ్డి, రాజేష్ రెడ్డి, రామ్ రెడ్డి, రామ్ రెడ్డి లక్ష్మీ ్మ నారాయణ రెడ్డి,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష ్మయ్య, దమ్మాలపాటి సత్య నారాయణ, చింతలపూడి శేఖర్ తది తరులు పాల్గొన్నారు.






## ఉత్తమ ఉపాధ్యాయురాలుకే.ఎన్.వి.ఎల్. భవానిఉద్యోగ విరమణ సభలో పలువురు వక్తలు వెల్లడి

నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:

క్రమశిక్షణ, అంకితభావం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయురాలు కే.ఎన్.వి.ఎల్ భవాని అని పలువురు వక్తలు ఘనంగా కొనియాడారు. అప్పలనరసింహాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.ఎన్.వి.ఎల్ భవాని ఉద్యోగ విరమణ, అభినందన సన్మాన కార్యక్రమం ఆదివారం నేలకొండపల్లి నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ



ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయురాలుకే.ఎన్.వి.ఎల్ భవాని అని ఆయన అన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కే.ఎన్.వి.ఎల్ భవాని, మానుకొండ దుర్గారావు దంపతులను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాలరెడ్డి, రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షుడు పి.దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, పి.ఆర్.టి.యు జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్. కృష్ణమోహన్, పిఆర్.పి రాష్ట్ర అధ్యక్షులు ఎం మధు, ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య, పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్నకుమార్, నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ, అప్పలనరసింహపురం గ్రామ సర్పంచ్ మన్నే రాజేశ్వరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, పసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ వర్గాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏకాభిప్రాయం కుదిరిన వర్తక సంఘం, హమాలి సంఘాల మధ్య చర్చలు

నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:

ఎగుమతులు, దిగుమతుల పైప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వర్తక సంఘం, హమాలీ సంఘం ప్రతినిధుల మధ్య జరిగే చర్చలు ఆదివారం నేలకొండపల్లి లోనిమండల సిపిఐ కార్యాలయం నందు ఏఐటియుసి అధ్యక్షులు కర్నాటి భానుప్రసాద్, స్థానిక పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు సమక్షంలో ఏకాభిప్రాయం కుదరడంతో విజయవంతంగా ముగిసాయి. ఈరోజు కుదిరినటువంటి ఏకాభిప్రాయం చర్చల నిర్ణయాలు 2028 ఫిబ్రవరి నెల వరకు వర్తిస్తుందని ఇరు వర్గాలకు ఏఐటియుసి అధ్యక్షులు కర్నాటి భాను ప్రసాద్, స్థానిక వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు తెలిపారు.ఎలాంటి వాయిదాలు లేకుండా చర్చలు ప్రశాంతంగా జరిపినందుకు వర్తక సంఘ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ఏఐటియుసి అధ్యక్షులు కర్నాటి భానుప్రసాద్ కు వర్తక సంఘం సభ్యులు,హమాలి యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘ మాజీ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం, సంఘ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు, దోసపాటి రాము, రమేష్, జానారెడ్డి, హమాలి సంఘ ప్రతినిధులు మామిడి ఉపేందర్, చిలకల ఉపేందర్, కైలాసపు అంజయ్య, చెక్కల శ్రీనివాస్, చెరుకు వీరబాబు, లక్ష ్మయ్య పాల్గొన్నారు.



# కాయ్ రాజా కాయ్..!

## జిల్లాలో జోరుగా ఐపీఎల్ పందేలు

## ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ దందా

## చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఐపీఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం కావడంతో బెట్టింగ్ దందా కూడా ప్రారంభమైంది. గతంలో కొన్ని అడ్డాలను ఏర్పాటుచేసుకొని పందేలు నిర్వహించగా పోలీసుల నిఘా దాడులతో బెట్టింగ్ రాయుళ్లు రూట్ మార్చారు. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అంతా ఆన్లైన్లోనే నడిపిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ కేంద్రంగా ఎక్కడివారు అక్కడే ఉంటూ బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. మ్యాచ్ టూ మ్యాచ్, బాల్ టూ బాల్ బెట్టింగ్లు జిల్లాలో భారీగా జరుగుతున్నాయి. గతంలో జిల్లాకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ బెట్టింగ్ వ్యవహారాల్లో కీలక సూత్రధారులుగా వ్యవహరించారు. ప్రస్తుతం కొత్తవారు, యువత ఈ బెట్టింగ్ వ్యవహారాల్లో కీలకంగా మారినట్లు సమాచారం.



### జిల్లావ్యాప్తంగా యువత భారీ బెట్టింగ్లు

ఐపీఎల్ మ్యాచ్లు ప్రారంభమయిన నాటి నుంచి బహిరంగంగా బెట్టింగ్ హడావుడి కనిపించకపోయినా ఆన్లైన్లోనే మ్యాచ్లకు సంబంధించి జిల్లాలో భారీగా బెట్టింగ్ వ్యాపారం నడుస్తోంది. పోలీసుల దాడులను దృష్టిలో ఉంచుకుని బుకీలు ఈ సారి కొత్త తరహా బెట్టింగ్లకు తెరలేపారు. తమకు పరిచయం ఉన్న యువతను, స్నేహితులను పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా కొత్త వారిని బెట్టింగ్లకు ఆహ్వానిస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. తలాపాపం తిలా పిడికెడు అన్నట్లు వారికి వచ్చే కమీషన్ కొంతభాగం తగ్గించుకొని తమతో సంబంధాలు ఉన్నవారికి ఎంతోకొంత కమీషన్ ముట్టచెబుతున్నారు. వారిని అవతలి వ్యక్తి నగదుకు హామీగా నిలబెడుతున్నారు. ఎవరికి వారు తమ తమ ప్రాంతాల్లో ఉంటూ మ్యాచ్లను తిలకించేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. బుకీలు సైతం తమ తమ ప్రాంతాల్లోనే ఉంటూ వారికి పరిచయం ఉన్న వ్యక్తులతో బెట్టింగ్ మాట్లాడుకుంటారు. అంతా స్మార్ట్ ఫోన్ లోనే నడిపించడం ద్వారా పోలీసులకు దొరకకుండా ఉండాలన్నదే వారి వ్యూహంగా కనబడుతోంది. ఎక్కడో ఒకచోట చిన్న చిన్న బెట్టింగ్లతో పబ్బం గడుపుకునే యువత తప్ప పెద్ద పెద్ద బుకీలు, పెద్ద ఎత్తున బెట్టింగ్లు వేసేవారు వారి రహస్య ప్రాంతాల్లోనే ఉంటూ బెట్టింగ్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

### మధ్యవర్తులే కీలకం:

కమీషన్ల ఆశ చూపి యువతను మీడియేటర్లుగా వాడుకుంటున్న బుకీలు వారి పరిచయాలు, హామీలతో లక్షల్లో బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. మధ్యవర్తుల హామీ ద్వారాజిల్లాలో భారీస్థాయిలో బెట్టింగ్ దందా కొనసాగుతోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఓడిన వ్యక్తుల నుండి నగదు కలెక్ట్ చేసుకొని తమకు కమీషన్ ఇచ్చే వ్యక్తులకు నగదు అందజేసే బాధ్యత మధ్యవర్తులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్ ఓడిన వ్యక్తులు నగదు చెల్లించిన, ఇవ్వకపోయిన మధ్యవర్తులుగా ఉన్న వ్యక్తులే పూర్తిస్థాయి బాధ్యత వహించేలా కొందరు బుకీలు వారి నుంచి అంగీకార పత్రాలు సైతం తీసుకుంటున్నట్లు సమాచారం తెలిసింది.

### ఇతర ప్రాంతాలకు టూర్లు :

ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లో ఆరితేరిన కొందరు బుకీలు, వారి కింద ఏజెంట్లుగా పనిచేసే వ్యక్తులు ఈ ఐపీఎల్ సీజన్లో భారీస్థాయిలో పందేలా సొమ్ములను ఇటు అటు చేరవేస్తున్నట్లు తెలిసింది. మ్యాచ్ ముగిసిన 24 గంటల అనంతరం నగదును పందేం ఓడిన వారి నుంచి వసూళ్లు చేసి పందేం గెలిచిన వారికి ముట్టచెప్పాలి. జిల్లాలో పైకి ఇతర వ్యాపారాలు, ఉద్యోగాలు చేసే వ్యక్తులు, కొందరు యువకులు ఐపీఎల్ సీజన్లో భారీస్థాయిలో పందేలు నిర్వహించడం, మధ్యవర్తులుగా వ్యవహరించడం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీని కోసం సదరు వ్యక్తులు దుబాయ్, థాయ్లాండ్, గోవా ట్రిపులు వేసి బెట్టింగ్లు నిర్వహిస్తున్నట్లు కీలక సమాచారం అందుతోంది.



## మాదారం గ్రామాన్ని అతలాకుతలం చేసిన గాలి వాన బీభత్సం

### తడిసి ముద్దయిన మొక్కజొన్నలు

### విద్యుత్ సరఫరాకు తీవ్ర నష్టం

### నేల కొరిగిన 20 విద్యుత్ స్తంభాలు

కారేపల్లి మే 3 ప్రభాతవార్త



సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం సాయంకాలం గాలి వాన ఉధృతంగా రావడంతో గ్రామాన్ని అతలాకుతలం చేసింది. భారీ స్థాయిలో చెట్టు విరిగిపోవడంతో పాటు 20 విద్యుత్ స్తంభాలు నేల కురిగాయి. గ్రామంలో అనేక చెట్లు విద్యుత్తు సరఫరా చేసే తీగలపై పడటంతో భారీ నష్టాన్ని చేకూర్చాయి. గ్రామ సమీపంలో గంగమ్మ తల్లి గుడి వద్ద 11కె.వి విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జంగాల కాలనీలో రేకులతో ఏర్పాటు చేసిన ఇల్లు పూర్తిగా లేచిపోయాయి. గాలి వానకు తోడు భారీ వర్షం పడటంతో గ్రామస్తులు ఇబ్బందుల పాలయ్యారు. మాదారం గ్రామంలో ఇటీవల మొక్కజొన్న కొలుమూల కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు భారీగా మొక్కజొన్నలు ఆరబోశారు. మొక్కజొన్నలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ పాలకవర్గం సభ్యులు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా విరిగిపోయిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. మొక్కజొన్న రైతులకి తీవ్ర నష్టం వాటిల్లింది. జరిగిన నష్టాన్ని మాజీ సర్పంచ్ ఫోన్లో మాదారంలో జరిగిన సమాచారం ఇవ్వగా నష్టం పై తక్షణమే స్పందించిన వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్రైతుల మొక్కజొన్న అప్పయ్యగూడెం గూడెం గోడౌన్ కి తరలించాలని సొసైటీ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 3 ప్రభాతవార్త



సోమవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.




## బాధ్యతలు స్వీకరించిన అడ్వకేట్ భానుప్రియ

కొత్తగూడెం లీగల్, మే 3 ప్రభాతవార్త

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన అడ్వకేట్ సుంకర భానుప్రియ భాధ్యతలు స్వీకరించారు. నేడు హైదరాబాద్ లోని సమతా నాలేడ్జ్ సెంటర్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు యన్.జే. సాంమ్సన్ నియమకపు పత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో భానుప్రియ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం తో ఆవిర్భావించిన ఐ.యల్.పి.ఏ దేశం కోసం, రాజ్యాంగం కోసం పనిచేస్తుందని న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం లో శిక్షణతో పాటు, న్యాయవాదుల సమస్యలు పరిష్కరం కోసం ఐ.యల్.పి.ఏ. పని చేస్తుందని తెలిపారు. తనపై నమ్మకం తో తనకు జాతీయ స్థాయి పదవి ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షురాలు సుజాత ఛౌడంటే, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు యన్.జే.సాంమ్సన్ కు భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ రెడ్డి, మారపాక రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జనపరెడ్డి గోపి కృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడ్డ సామంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ లక్షి     ్మ, సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నీట్‌యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త

వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్‌యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తు, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అంక్షాలు అమలులో ఉంటుందన్నారు. శాంతి నగర్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.